ఆంధ్రజ్యోతి
andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 36.4 • కనిష్ఠం 18.6
నిర్మల్ జిల్లా వార్తలు
8
బుధవారం 19 ఫిబ్రవరి 2025

పాలక మండలి నియామకానికి రాజకీయ గ్రహణం



- బాసర దేవస్థానంలో పదేళ్ల నుంచి లభించని 'మోక్షం'
- స్థానిక రాజకీయ వర్గపోరు కారణంగా వాయిదాలు
- అస్తవ్యస్త నిర్వహణతో అభాసుపాలు
- బాసర ఆలయ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం

బాసర, ఫిబ్రవరి, 18 : (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోనే ప్రముఖ దేవస్థానాల్లో ఒకటైన బాసర దేవస్థాన పాలకవర్గ ఏర్పాటుకు రాజకీయ గ్రహణం పట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి ఒక్కసారి ఏడాది కాలానికి రెనోవేషన్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ తర్వాత పాలకవర్గం ఏర్పాటు చేయలేదు. రాష్ట్రంలో వివిధ దేవాలయాలకు మూడు, నాలుగసార్లు పాలక వర్గాలు మారినప్పటికీ బాసరను మాత్రం దేవాదాయశాఖ పక్కన పెట్టింది. ఇందుకు స్థానికంగా ఉన్న రాజకీయ వర్గ విబేధాలే కారణమని తెలుస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదే పరిస్థితి నెలకొంది. అమ్మవారి ఆలయ పాలకవర్గ ఏర్పాటుకు ఆటంకంగా మారింది. ఫలితంగా ఆలయంలో అవినీతి ప్రక్షాళన, భక్తుల సమస్యల పరిష్కారం నోచుకోకపోవడం, బాసర అభివృద్ధి వంటివి జరగడం లేదు. స్థానిక రాజకీయ అనిశ్చితి వల్ల బాసర అమ్మవారి ఆలయ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పుణ్యక్షేత్ర అభివృద్ధి విషయంలో చొరవ చూపే వారు కరువవుతున్నారు. కనీసం పాలకవర్గం ఉండుంటే ప్రజల ఒత్తిడిని గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం జరగేదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. అధికార వర్గాలు అభివృద్ధి విషయంలో వాళ్ల స్థాయి వరకే ప్రయత్నాలు జరుగుతాయని కాని పాలక వర్గం ఉండుంటే బాసర అభివృద్ధి జరిగేదని, వచ్చిన నిధులు రూ. 42 కోట్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడి ఉండేది కాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



నోటిఫికేషన్‌లు.. వాయిదాలు

గత రెండు సార్లు బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో మూడు నుంచి నాలుగుసార్లు పాలకవర్గాలు మారాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా ఆలయాలకు పాలకవర్గాలు ఏర్పాటు చేశారు. కాని బాసరకు మాత్రం దేవాదాయ శాఖ పట్టించుకోవడం లేదు. గతంలో రెండుసార్లు పాలకవర్గ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తులు కూడా స్వీకరించారు. పాలకవర్గం ఏర్పాటును పెండింగ్‌లో ఉంచారు.

రాజకీయ విబేధాలతోనే ఆటంకం

కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాసర ఆలయానికి రిన్నోవేషన్ కమిటీ పేరిట పాలకవర్గాన్ని నియమించింది. ఈ కమిటీ ఏడాది కాలం పనిచేసింది. ఈ కాలంలో కమిటీలో ఉన్న సభ్యుల వర్గపోరు అప్పటి ప్రజా ప్రతినిధులకు తలనొప్పిగా మారింది. బహిరంగంగానే సోషల్ మీడియాలో రచ్చకెక్కారు. అప్పటి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో అప్పటి నుంచి బాసర పాలకవర్గ ఏర్పాటుకు అప్పటి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తొక్కిపెట్టారు. ఎంత ఒత్తిడి వచ్చినా నోటిఫికేషన్‌లు వేసి దరఖాస్తులు స్వీకరించినప్పటికి పాలకవర్గాన్ని మాత్రం పెండింగ్‌లో ఉంచారు. చివరికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు సైతం నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు స్వీకరించినప్పటికి పాలకవర్గాన్ని మాత్రం రాజకీయ కారణాలతోనే నెలల తరబడి పెండింగ్‌లో పక్కన పెట్టారు.

ప్రస్తుతం మరింత జఠిలం

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. స్థానికంగా బీజేపీ ఎమ్మెల్యే ప్రతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా గతంలో ఇక్కడ పనిచేసిన బీఆర్ఎస్ నాయకులే కీలక నేతలున్నారు. అధికార పార్టీలో వర్గవిబేదాలతో పాటు ఇక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండడం రాజకీయంగా పాలకవర్గ ఏర్పాటుకు మరింత జఠిలంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు పాలకవర్గ ఏర్పాటు చేసే పరిస్థితులైతే కనిపించడం లేదు. అధికార పార్టీలో ఉన్న వర్గ విభేదాలే ఇందుకు కారణంగా తెలుస్తుంది. లేదంటే రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలకు పాలకవర్గాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బాసరకు కూడా నియమించేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లాకు చెందిన వ్యక్తి రెండు దఫాలు సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి ఉన్నప్పటికి రాజకీయంగా సమన్వయపరచలేక పోయారని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిల్లో ప్రస్తుతం బాసర ఆలయ పాలకవర్గ ఏర్పాటుకు చొరవ ఎవరూ చూపిస్తారనే ప్రశ్న తలెత్తుతుంది.

బాసర అభివృద్ధిపై ప్రభావం

అమ్మవారి ఆలయ అభివృద్ధి విషయంలో జరుగుతున్న జాప్యం అందరికి తెలిసిందే. గత కొన్నేళ్ల నుంచి బాసర అభివృద్ధిపై స్థానికుల నుంచి డిమాండ్ ఉన్నప్పటికి క్రిందటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు స్థానికంగా ఉన్నాయి. కనీసం అప్పటి ప్రభుత్వం నిధులిచ్చి పనులను చేపట్టకపోగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం ఇచ్చిన రూ.42 కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడంపై స్థానికంగా అసంతృప్తి వ్యక్తమవుతుంది. పాలకవర్గం ఉన్నట్లయితే గత ప్రభుత్వ హయాంలోనే మాస్టర్‌ప్లాన్ పనులు ప్రారంభమయ్యేవని స్థానికులు భావిస్తున్నారు. ఈ జాప్యం కూడా జరిగి ఉండేది కాదని ఇక్కడున్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాసర అభివృద్ధి జరిగేలా పాలక వర్గ సభ్యులు ప్రయత్నించే వారని అంటున్నారు. అదేవిధంగా ఆలయంలో ఎంతో కొంత అవినీతి, అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకునేవారు. ఏళ్ల తరబడి ఖాళీగా ఉంటున్న ఆలయ ఈవో పోస్టు భర్తీ అయ్యేది. ఇలా ప్రతిదీ బాసర ఆలయంలో పెండింగ్ ఉన్న పనులకు భక్తుల సౌకర్యాల మెరుగుకు పాలకవర్గ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది.

అంజన్నస్వామి భక్తుల మాలధారణ



మాల ధరించిన అంజన్నస్వామి భక్తులు

లోకేశ్వరం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు ధర్మోరా, పంచగుడి గ్రామానికి చెందిన అంజన్నస్వామి భక్తులు మంగళవారం నిజామాబాద్ జిల్లాలోని సారంగాపూర్ హనుమాన్ గుడిలో అక్కడ ఉండేటటువంటి గుడి అర్చకుల ద్వారా మాలధారణ ధరించారు. అంజన్నమాల ధరించిన భక్తులు 41 రోజు నియమ నిష్ఠలతో స్వామివారిని నిత్యం పూజిస్తూ భక్తి శ్రద్ధలతో స్వామివారిని కొలుస్తూ ఉంటారు. ఇందులో భాగంగా లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో మంగళవారం నుంచి నూతన ఆంజనేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలు ప్రారంభమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఆలయాలకు నిధులు విడుదల చేయించండి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్ట వద్ద నిర్మిస్తున్న సంత్ సేవాలాల్ మహరాజ్, జగదాంబ ఆలయాలకు నిధులు రూ.50 లక్షలు విడుదల చేయించాలని డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరి రావుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, జైసింగ్, జాదవ్‌సంతోష్, మంగియా నాయక్, వకీల్ ఆయనను కలిశారు.

నేడు ఇసుక వేలం వేయనున్న తహసీల్దార్



కడెం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగాపూర్, ఎలగడప గ్రామాల సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఇటీవల అధికారులు సీజ్ చేశారు. పట్టుకున్న ఇసుక తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఆ ఇసుకను నేడు (బుధవారం) కడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 12 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రభాకర్ వెల్లడించారు. మొత్తం 111 క్యూబిక్ మీటర్లకు గాను 3 క్యూబిక్ మీటర్లకు రూ. 1800 చొప్పున ధర నిర్ణయించడం జరిగిందన్నారు.

కారు, బైక్ ఢీ.. ఒకరి మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ద్విచక్ర వాహనం

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మామడ మండలంలోని కిషన్‌రావుపేటకు చెందిన ఆత్మారామ్, అతని కొడుకు శ్రీకాంత్ మండలంలోని భాగ్యనగర్ గ్రామంలోని యూటర్న్ వద్ద (జాతీయ రహదారి 44) రోడ్డు పక్కన మోటార్ సైకిల్‌ను పట్టుకొని మాట్లాడుతుండగా ఈ క్రమంలో ఆర్మూర్ వైపు నుంచి అతి వేగంగా అజాగ్రత్తగా కారు (ఎంహెచ్ 34 ఏఎస్ 9990) నడిపి రోడ్డు పక్కన ఉన్న బైక్‌ను వెనుక నుండి ఢీకొట్టింది. దీంతో ఇద్దరికీ గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆత్మారామ్ మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితులకు ఆరు నెలల జైలు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదం కేసులో నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సుమలత మంగళవారం తెలిపారు. ఆమె వివరాల ప్రకారం తేదీ 23.11.2016న వడ్యాల్ గ్రామశివారులోని సరస్వతీ కెనాల్ బ్రిడ్జి వద్ద ఆటో డ్రైవర్ షేక్ ఇమ్రాన్ ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ షేక్ సోఫీ ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురెదురుగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో వడ్యాల్ గ్రామానికి చెందిన బొచ్చు రాజవ్వ, లక్ష్మణచాంద గ్రామానికి చెందిన నిమ్మల గోదావరి అనే ఇద్దరు మహిళలకు తీవ్రమైన గాయాలు కావడంతో లక్ష్మణచాంద పోలీసులు ఇట్టి ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రథమశ్రేణి న్యాయస్థానం అడిషనల్ పీపీ దేవేందర్ ముఖ్యమైన సాక్షులను ప్రవేశపెట్టి కేసు రుజువు చేయడంతో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆర్. అజయ్ కుమార్ ఇద్దరు డ్రైవర్లు అయినటువంటి షేక్ ఇమ్రాన్, షేక్ సోఫీలకు 6 నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరిగిందని ఆమె వివరించారు.

లక్ష్మణచాందలో పర్యటించిన ఆర్డీవో

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి మంగళవారం మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ నెల 27న జరిగే స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలకేంద్రంలో గల హైస్కూల్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఆర్ఐ నరేందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి త్రాగునీరు. విద్యుత్ వినియోగం, రైతు భరోసా, ఆహార భద్రత కార్డుల పరిశీలన, రబీ సీజన్ సాగునీరు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికీ నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవి కాలంలో వ్యవసాయానికి, తాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండాచర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రైతుభరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యాచరణ రూపొంది స్తున్నామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలను కలెక్టర్ సీఎస్‌కు వివరించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు

ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక ఆహార మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వసతి గృహ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలుపరుస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్‌ను ఈ సందర్భంగా సీఎస్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, ఇరిగేషన్, ఎస్ఈ రవీందర్, డీపీవో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్‌కృష్ణ డీఎస్‌వో కిరణ్‌కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లను వేగవంతం చేయండి

- అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మున్సిపల్ అధికారులతో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

భైంసా, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) ; మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రణాళిక బద్ధమైన చర్యల ద్వారా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేష్ కుమార్, రెవెన్యూ విభాగపు అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగింపు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోజువారి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకొని అందుకు అనుగుణంగా పన్నుల వసూళ్లను చేపట్టాలన్నారు. పెండింగ్ పన్నుల వసూళ్ల కోసం పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ఆస్తి పన్నుల, నీటి కూలాయి పన్ను, లైసెన్సులు, ప్రకటనల పన్నుల వసూళ్ల నివేదికలను పరిశీలించారు. పట్టణ వాసులందరూ సకాలంలో పన్నులు చెల్లించి భైంసా అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీ మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉంది

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కడెం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిసిన కడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం అధ్యక్షులు మండల కేంద్రంలో షాదీ ఖానా, ఖబ్రస్థాన్, మైనారిటీల సమస్యల కోసం ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలను పరిష్కరించి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేతో పేర్కొన్నారు. ఈ విషయంపై ఖానాపూర్ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడెం జామ మస్జీద్, మొహమ్మదియా మస్జీద్ అధ్యక్షులు వజీర్ ఉర్ రెహమాన్, వాజీద్ ఖాన్, మహమూద్, షర్ఫుద్దీన్, వసిఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



మైనారిటీ నాయకులతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి



ఎడుదూర్ భోజన్న మృతదేహం

దిలావర్‌పూర్ , ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ (జి) గ్రామానికి చెందిన ఎడుదూర్ భోజన్న (55) కొడుకు ప్రవీణ్ అందుడు. ప్రవీణ్‌కు ఇటీవల గ్రూప్ 4 లో దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగం వచ్చింది. అయితే అందుడైన కొడుకును భోజన్న ప్రతిరోజు నర్సాపూర్ (జి) నుంచి తోడుగా కార్యాలయం విధులకు తీసుకవచ్చే వాడు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో విధులు ముగియగానే అందుడైన కొడుకు చేతిని పట్టుకొని నర్సాపూర్(జి) వెళ్లేందుకు బస్టాండ్‌కు నడుచుకుంటూ వెల్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. భోజన్నకు తీవ్ర గాయాలవ్వగా వెంటనే నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అందుడైన కొడుకుకు తోడుగా వచ్చి ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలిచి వేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కిరాణాషాప్‌లో అక్రమ మద్యం పట్టివేత



తనిఖీల్లో పట్టుబడిన మద్యం బాటిళ్లతో పోలీసులు

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో సోమవారం రాత్రి పోలీసులు కిరాణాషాప్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ కిరాణాషాప్‌లో తనిఖీలు నిర్వహించగా 20.14 లీటర్ల మద్యం లభించింది. ఈ సంఘటనలో దుకాణా యజమాని ముచ్చిండ్ల అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామంలో మద్యం విక్రయాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

లక్ష్మణచాందలో పర్యటించిన ఆర్డీవో రత్నకల్యాణి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి మంగళవారం మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ నెల 27న జరిగే స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలకేంద్రంలో గల హైస్కూల్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు.



డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా సహకార అధికారి బి.మోహన్

‘జిల్లా సహకార సంఘు’ డైరీ ఆవిష్కరణ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల 2025 డైరీని జిల్లా సహకార అధికారి బి.మోహన్‌చే జిల్లా సహకార అధికారి కార్యాలయంలో జిల్లా యూనియన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారులు ముజాఫర్, ఆత్మారాం, జిల్లా యూనియన్ అధ్యక్షుడు కే.పండరి, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గంగన్న, సంతోష్ గౌడ్, వివిధ సంఘాల కార్యదర్శులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

మరచిపోయిన బ్యాగు అప్పగింత

ఉట్నూర్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వచ్చిన భక్తురాలు ఉట్నూర్ డిపో బస్సులో బ్యాగు మరిచి పోవడంతో ప్రయాణికురాలు వివరాలను తెలుసుకుని మంగళవారం ఉట్నూర్ డిపోలో బ్యాగును అప్పగించారు. ఇంద్రవెల్లికి చెందిన భవిత ఆదిలాబాద్ నుంచి ట్రావెల్స్‌లో ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు హాజరై తిరిగి రాగా.. ట్రావెల్స్ ఆదిలాబాద్ వరకే రావడంతో ఉట్నూర్ డిపో బస్సు ఆశ్రయించి ఇంద్రవెల్లిలో దిగిపోయింది. దీంతో బ్యాగులు అధికంగా ఉండడంతో ఒక బ్యాగు మరిచి పోయిన విషయం ఇంటికి వెళ్లాక తెలుసుకుని సంబంధిత అధికారులను సంప్రదించారు. ఇందులో ఉట్నూర్ డిపో సూపరింటెండెంట్ శకుంతల రాజన్న, టిఐత్రి వెంకటేశ్, సెక్యూరిటీ కానిస్టేబుల్ వెంకటేశ్, సిబ్బంది రవికుమార్‌లున్నారు.

పెళ్లి చేసుకుంటానని యువకుడి మోసం

బోథ్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన చౌహాన్ నందిని అనే యువతి అదే గ్రామానికి చెందిన నవీన్ గత కొంత కాలంగా ప్రేమించాడని అయితే పెళ్లి మాట ఎత్తేసరికి పెళ్లి చేసుకోవడానిక యువతి స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఇరువురి మధ్య ఉన్న ప్రేమ వ్యవహారాన్ని గ్రామస్థులు చూడడం జరిగిందని. దీంతో డిసెంబర్ 29న పంచాయతీ నిర్వహించగా నేను పెళ్లి చేసుకోను అంటూనే మూడు లక్షల రూపాయలు వరకట్నం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అంతేకాక తనను పెళ్లి చేసుకుంటానని తెలుపడంతో పాటు తనకు వచ్చిన సంబంధాలన్నింటిని చెడగొట్టాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. అయితే తనను చంపుతామంటూ యువకుని కుటుంబీకులు బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. తనను పెళ్లి చేసుకోకుండా మోసం చేసిన యువకునితో పాటు ఆయన కుటుంబీకులైన దినేష్, కవిత, మీనాబాయి, రాజు,రమేష్‌ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ఎస్సై ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైక్ చోరీ.. కేసు నమోదు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద బైక్ చోరీకి గురైంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని తాటిగూడకు చెందిన షేక్ అయూబ్ ఈనెల 12న సాయంత్రం ఆరు గంటల సమయంలో స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం బయట తన స్పెండర్ ప్లస్ బైక్‌ను (టీఎస్01ఈఎం5913) పార్క్ చేసి లోపలికి వెళ్లి వెళ్లారు. స్టేడియంలో వాకింగ్ చేసి గంట తర్వాత తిరిగి వచ్చి చూసేసరికి తన బైక్ కనిపించలేదు. కాగా పలుచోట్ల వెతికినా దొరకలేదు. దీంతో మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇస్సాక్ అలీ తెలిపారు.



కత్తిపోట్లతో మృతి చెందిన మహేందర్



రోధిస్తున్న కుటుంబ సభ్యులు

రుయ్యాడిలో కత్తిపోట్ల కలకం

● బావను కత్తితో పొడిచి చంపిన బామ్మర్ది

తలమడుగు, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో కత్తిపోట్ల దాడిలో ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాలోని అదే మండలం తంతోలి గ్రామానికి చెందిన కొక్కూరు మహేందర్(42) అతని భార్య నవనీత గత 13 సంవత్సరాల క్రితం అదే జిల్లాలోని తలమడుగు మండలం రుయ్యాడి గ్రామానికి బతుకు తెరువు కోసం వచ్చారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా గత నెల రోజుల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని నవనీత అత్తగారు, తల్లి గారి కుటుంబ సభ్యులకు వివరించింది. అదే గ్రామంలో ఆమె సోదరుడు అశోక్ నివసిస్తున్నాడు. అంతేకాకుండా బామ్మర్ది అశోక్ బావ అయిన మహేందర్‌ను విషయాన్ని అడుగుదామని మంగళవారం బావ ఇంటికి వచ్చాడు. వారిద్దరి మధ్య మాటమాట పెరిగి గొడవకు దారి తీసింది. కాగా, మహేందర్‌పై అశోక్ కత్తితో దాడి చేయగా కత్తి గుండెలో గుచ్చుకుని మహేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలాన్ని రూరల్ సీఐ ఫణిందర్, తాంసి ఎస్సై రాధిక పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు మహేందర్‌కు కుమారుడు, కూతురు ఉన్నారు.

అన్నదాతలు ఆగమాగం!

(5వ పేజీ తరువాయి...)

వాపోతున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద అంతంతమాత్రంగానే ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. ఏళ్ల తరబడి ఊరిస్తూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులపై అన్నదాతలు ఆశలు వదులకుంటున్నారు.

ధీమానివ్వని బీమా

అతివృష్టి అనావృష్టి కారణంగా జిల్లాలో యేటా వేల ఎకరాల పంటలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అయినా ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదు. గతేడు వానాకాలం సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 3వేల ఎకరాలకుపైగా పంటలు వరదనీటిలో మునిగి దెబ్బతిన్నాయి. దీంతో ఎకరాన రూ.10వేలు చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. కాని పంటల బీమను అమలు చేస్తే రైతులకు ఎంతో ఉపయోకరంగా ఉంటుంది. గత బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా.. ఇప్పటి వరకు పంటల బీమా పథకం అమలుపై ఊసెత్తడం లేదు. ప్రకృతి వైపరీత్యాలపై భారం వేసి రైతులు పంటలను సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా ఈ పథకాన్ని అమలు చేస్తే రైతుల్లో కొంత ధీమా ఉంటుంది. ముఖ్యంగా పత్తి పంట సాగుతో రైతులు పెద్ద సాహసమే చేయాల్సి వస్తుంది. ఎప్పుడు? ఏం జరుగుతుందో? చెప్పలేని పరిస్థితి ఉంటుందని రైతులు వాపోతున్నారు. పత్తి పంటను సాగు చేస్తున్న రైతులే జిల్లాలో ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడడం మరింత ఆందోళన రేపుతోంది.

రైతుల ప్రతీ పంటకు మద్దతు ధరను అందించాలి

● బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

జైనథ్ రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు పండించిన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరలను రైతులకు అదించాలని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. మంగళవారం జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కంది, జోన్న పంటలను రైతు నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. రైతులు పంట మార్పిడి పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు బిక్కిగోవర్ధన్‌యాదవ్, జైనథ్ మండల మాజీ ఉపాధ్యక్షులు పట్టెపువిలాస్, దీపాయిగూడ గ్రామ మాజీ సర్పంచ్ బొల్లిగంగన్న, నాయకులు లక్ష్మణ్, బట్టుసతీష్, రామన్న, నల్ల రామన్న, గేడం విఠల్, పట్టెపు అశోక్, సీహెచ్ ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.



దీపాయిగూడలో జొన్న పంటను పరిశీలిస్తున్న జోగు రామన్న

‘ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించండి ’

తాంసి రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఈ నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అంజిరెడ్డి అనే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక అంజిరెడ్డి అని అన్నారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందులో మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ యాదవ్, కాళ్ల అనిల్ రెడ్డి, నాగిడి నర్సారెడ్డి, సంతోష్, తదితరులు ఉన్నారు.

‘ప్రశాంత వాతావరణంలో క్రీడలు ఆడాలి’

బోథ్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లాల్ పిచ్ మైదానంలో మంగళవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో క్రికెట్ ఆడాలని కోరారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందించుకోవాలన్నారు మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతిగా 15,000 అందిస్తున్న ఎమ్మెల్యేకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మావల, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని దస్నాపూర్ సమీపంలో ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సీఐ ఫణీంధర్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను మైనింగ్ అధికారులకు అప్పగిస్తున్నామన్నారు. ఇందులో మావల ఎస్సైలు వంగ విష్ణువర్ధన్, గౌతమ్, తదితరులు ఉన్నారు.

‘23న హీరాసుక జయంతి వేడుకలు’

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): గోండి ధర్మ గురు హీరాసుక జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రధాన్ సంఘం మండల అధ్యక్షులు గేడం భారత్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో హీరాసుక్క జయంతికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 23వ తేదిన ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో వేడుకలు ఉంటాయని, సమాజ్ పెద్దలు, ఉద్యోగస్తులు, యువతీ, యువకులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

భార్యపై భర్త కత్తితో దాడి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలానికి చెందిన సంజీవనితో అదే మండలానికి చెందిన ధన్నోర్(బి) గ్రామానికి చెందిన గుట్టె అంకుష్‌కు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కొడుకు, కూతురు జన్మించారు. వీరి దాంపత్య జీవితం సజావుగా సాగుతుండగా కొన్ని రోజులుగా వీరి మధ్య మనస్పర్ధలు రావడంతో సంజీవని తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. ఎన్నిమార్లు ఇంటికి రావాలని కోరినా రాకపోవడంతో భార్యపై కక్ష పెంచుకున్న అంకుష్ మంగళవారం అత్తగారింటికి వెళ్లి భార్యతో గొడవకు దిగాడు. ఆగ్రహానికి గురైన అంకుష్ భార్యపై కత్తితో దాడి చేయగా పక్కనే ఉన్న అత్తమ్మ కేంద్రె అనిత, ఆమె అమ్మమ్మ రాధాబాయి అడ్డుకోవడంతో వారికి గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన అతని భార్య సంజీవనిని జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అత్తమ్మ అనిత ఫిర్యాదు మేరకు అంకుష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



మృతుడు చంద్రకాంత్

తాంసి రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): క్షణికావేశంలో ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే.. తాంసి మండలంలోని బండల నాగాపూర్ గ్రామానికి చెందిన ముష్టి చంద్రకాంత్(30) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాధిక పేర్కొన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే చంద్రకాంత్ మంగళవారం సాయంత్రం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇంటికి వచ్చిన భార్య ఈ విషయాన్ని చూసి లబోదిబోమంటూ ఇరుగుపొరుగు వారికి చెప్పింది. వెంటనే పరుగు పరుగున వచ్చి కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వివరించారు. తాగిన మైకంలోనే ఈ సంఘటనకు పాల్పడి ఉంటాడని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడు వ్యవసాయం చేస్తూ సంతోషంగా జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడి భార్య ప్రవళిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాంసి ఎస్ఐ వివరించారు.

నిర్మల్‌లో వామపక్షాల నిరసన

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ పట్ల వామపక్షాలు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా నాయకులు కే. రాజన్న మాట్లాడుతూ...కేంద్రం రైతులను, కార్మికులను దోచుకొని కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగిపోతోందని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎన్ రెడ్డి, ఉపాలి, గంగన్న, వెంకటేష్, మహమూద్, అనంతరావు, పుండలిక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి ఉద్యోగులు అంకితమవ్వాలి

భైంసా, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) ; ఆర్టీసీ ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ పురోభివృద్ధికి అంకితభావంతో వ్యవహరించాలని భైంసా బస్ డిపో మేనేజర్ హరిప్రసాద్ సూచించారు. మంగళవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు సంస్థ ఉద్యోగులకు పవర్ ట్రెయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ సంస్థ మనది అనే భావన పెంపొందించుకొని విధులను చేపట్టాలన్నారు. ఇదే క్రమంలో ప్రయాణికులు సైతం మనవారు అనే దొరణితో వ్యవహరించాలన్నారు. ప్రయాణికులకు అనుకూలమైన సేవలందిస్తూ ఆర్టీసీ ప్రగతికి తోడ్పాటునివ్వాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టీసీలో చోటు చేసుకుంటున్న సాంకేతిక మార్పులు, చేర్పులకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు. ఇందులో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు శిక్షణ

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లోని రాంనగర్ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ స్వర్ణారెడ్డి మాట్లాడుతూ... తల్లికి మధుమేహం, రక్తపోటు, హార్ట్ సంబంధిత సమస్యలు ముందుగా గుర్తించాలని సూచించారు. అధిక ప్రమాద గర్భిణీల నిర్వహణ నివారణ పద్ధతులను తెలిపారు. డాక్టర్ శ్వేత, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

సోన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై మంగళవారం అవగాహన కల్పించినట్లు కళాకారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పాటల రూపంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుమయ తస్కీన్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రఘు, నాగరాజు, సుదర్శన్, లక్ష్మణ్, జితేందర్, మాధవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

నీటి నాణ్యతపై ..

ముథోల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానంలో మంగళవారం జిల్లా భూగర్భ జల శాఖ సంచార నీటి నాణ్యత ప్రయోగశాల ఆధ్వర్యంలో నీటి నాణ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల శాఖ సంచాలకులు శ్రీనివాస్‌బాబు, ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. ఈ. నర్సయ్య, డా. కే. విజయ్, డా. కార్తీక్, రైతులు, నీటి వినియోగదారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : చిన్నపిల్లలకు గుండెవ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని మంగళవారం స్థానిక కావేరి ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహించారు.

పందుల నియంత్రణకు చర్యలు తీసుకోండి

తహసీల్దార్‌కు దిలావర్‌పూర్ వీడీసీ వినతిపత్రం

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : పందులతో వేగలేక పోతున్నాం.... ఇళ్లలోకి చొరబడి వండుకున్న ఆహార పదార్థాలను తినేస్తున్నాయి. చిన్న పిల్లలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. పందులను నియంత్రించి సమస్యను పరిష్కరించండి అంటూ దిలావర్‌పూర్ వీడీసీ సభ్యులు మంగళవారం తహసీల్దార్ స్వాతికి వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో పందుల సంతతి విపరీతంగా పెరిగిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. తీవ్రమైన పారిశుద్ధ్య సమస్య ఏర్పడి రోగాల పాలవుతున్నామన్నారు. పందుల పెంపకం దారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. తలుపులు తెరిచి ఉన్న ఇళ్లలోకి చొరబడి వండుకున్న ఆహార పదార్థాలను తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయన్నారు. చొరవ తీసుకుని పందుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. సామ రాజేశ్వర్ రెడ్డి, కే. రాజారెడ్డి, నర్సయ్య, కోడే నవీన్, బొల్ల పోశెట్టి, నడుకుడ పోశెట్టి, కోండ్ర బక్కన్న, రమేష్, తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దిలావర్‌పూర్ వీడీసీ సభ్యులు

మొక్కలు ఎండిపోకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి



కాల్వ తాండలో నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీపీవో

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కాల్వ తాండలో మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీని, పాఠశాలను, అంగన్‌వాడీ సెంటర్, సెగ్రిగేషన్ షెడ్‌ను తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి ఎండల దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని ఇవ్వడంతో పాటు పైన నీడ కోసం గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయాలన్నారు. డీపీవో వెంట ఎంపీవో గోవర్ధన్ ఉన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించండి

భైంసా రూరల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భైంసా మండల అధ్యక్షురాలు నీరం సుష్మారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి ఆకాష్ సూచించారు. మంగళవారం భైంసా మండలంలోని వాలేగాం, ఇలేగాం, కామోల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఎన్నికల్లో హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలంటే ప్రశ్నించే గొంతుకు ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ నాయకత్వంలో భైంసా మండలం నుండి భారీ మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షురాలిని, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిని బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిగంబర్, సాయినాథ్ పటేల్, మాజీ ఎంపీటీసీ సుభాష్, కొటిక్‌వార్ కృష్ణ, మధుకర్, మహేందర్, రాకేష్, శివప్రసాద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

‘పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం’

ముథోల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : పట్టుదలతో చదివితే విజయం సొంతమవుతుందని మోహన్‌రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ అన్నారు. మంగళవారం ముథోల్ మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల(టి/ఎం), జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (యూ/ఎం), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, రబింద్ర హైస్కూల్, శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మోహన్‌రావు పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లి దండ్రులకు, గురువులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. చదివే మెళకువలు, అనుసరించాల్సిన విధానంపై వివరించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని, ప్రతి ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని

తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



లక్ష్మణచాందలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ కిషోర్‌కుమార్

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, మొరం అక్రమ తవ్వకాలను నిరోధించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఉప తహసీల్దార్ అజీజ్, ఆర్ఐ నరేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన డీఈవో

సారంగాపూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డీఈవో రామారావు పరిశీలించారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పదవ తరగతిలో ఉన్నటువంటి సి గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏ గ్రేడ్‌లోకి వచ్చేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని పేర్కొన్నారు. జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి వందకు వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనను అందించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులపై పలు సూచనలను ఇచ్చారు. ఈయన వెంట ఎంఈవో మధుసూదన్, ప్రధానోపాధ్యాయురాలు విజయతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు ఉపకరణాల ద్వారా బోధించాలి

సోన్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విలీన విద్యా సమన్వయకర్త ప్రవీణ్‌కుమార్ సోన్ మండల కేంద్రంలోని విలీన విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అందరినీ సర్వేలో గుర్తించాలని, వారి వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలని, వారికి అవసరమయ్యే ఉపకరణాలు, ప్రోత్సాహకాలు కచ్చితంగా అందించేటట్లు చూడాలని అక్కడి విలీన విద్యా వనరుల ఉపాధ్యాయురాలు సంధ్యారాణికి సూచించారు. విద్యార్థులందరికీ ఉపకరణాల ద్వారా బోధించాలని, వారికి వారి దైనందిన జీవిత కార్యకలాపాలకు సంబంధించిన చిన్న చిన్న వ్యవహారాలు స్వయంగా చేసుకునేటట్లు నేర్పించాలని సూచించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు.

వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

లోకేశ్వరం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలంలోని మన్మథ్ ఎక్స్ రోడ్, పంచగుడి గోదావరి వంతెన వద్ద మంగళవారం లోకేశ్వరం ఎస్సై అశోక్, వారి సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వరం ఎస్సై అశోక్ మాట్లాడుతూ... వాహనదారులు నిజ ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

ఫోకస్





దంతన్‌పల్లిలో నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్

బీర్సాయిపేట్‌లో ఆక్రమణకు గురవుతున్న బస్సుషెల్టర్

అలంకారప్రాయంగా బస్ షెల్టర్లు!

● కొన్ని చోట్ల బస్ షెల్టర్ల ఆక్రమణలు ● పార్కింగ్‌కు వినియోగించుకుంటున్న వైనం ● పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

ఉట్నూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): రెండు దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయాణికులకు నీడ కల్పించడానికి ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు అలంకార ప్రాయంగా మారాయి. మరికొన్ని చోట్ల ఆక్రమణలకు గురవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా తెలుగు గ్రామీణ క్రాంతి పథకం ద్వారా మంజూరైన పనులలో కొందరు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో బస్సుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఎదురుచూసే ప్రయాణికుల కోసం నీడ కల్పించాలని భావించి లక్షల రూపాయలతో నిర్మించిన బస్సుషెల్టర్లు ప్రజలకు ఏ మాత్రమూ పనికి ఉపయోగం లేకుండా పోతున్నాయి. ఉట్నూర్ మండలంలోని బీర్సాయిపేట, దంతనపల్లి, కోలాంగూడ, కొత్తగూడ(జి), చెక్‌పోస్టు కొత్తగూడ, పేరుకగూడెం, ఏందా, పులిమడుగు గ్రామాల్లో నిర్మించిన బస్సు షెల్టర్లు ప్రజలకు ఉపయోగంలోకి రావడంలేదు. ఆనాటి గ్రామీణ ప్రాంతాల ప్రజాప్రతినిధులకు ఉపాధి కల్పించడానికి ఈబస్సుషెల్టర్లు నిర్మించినట్లు ఆరోపణలున్నాయి.

ఆక్రమణకు గురి అవుతున్న బస్సు షెల్టర్లు!

మండలంలోని బీర్సాయిపేట, కోలాంగూడ, ఏందా ప్రాంతాలలో నిర్మించిన బస్సుషెల్టర్లు ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజలకు విమర్శిస్తున్నారు. ఏందా గ్రామంలో నిర్మించిన బస్సు షెల్టర్‌ను గత కొన్ని నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు గ్రామస్థులు కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏందా నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రజలు మాత్రం బస్సుల కోసం వాహనాల కోసం రోడ్డు పైన ఎండలో వేచి చూస్తున్నారు. అలంకారప్రాయంగా మారిన బస్సుషెల్టర్లను వినియోగంలోకి తెచ్చి ప్రజలకు ఉపయోగపడేలా ఆక్రమణలు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చెక్‌పోస్టు కొత్తగూడలో నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్



ఫొటో న్యూస్

పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు కనిపిస్తున్న దృశ్యం

ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్

● ఊడి పడుతున్న పై పెచ్చులు ● ఆందోళనలో స్థానిక ప్రజలు



కుభీర్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల నీటి ట్యాంకు ఇది. దశాబ్దాల క్రిందట అప్పటి గ్రామ జనాభాక అనుగుణంగా నిర్మాణం చేపట్టారు. అయితే అది పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపోయి ఇనుపచువ్వలు కనిపిస్తున్నాయి. అయినా ప్రతీ రోజు ఆ ట్యాంకులో గ్రామ పంచాయతీ సిబ్బంది మిషన్ భగీరథ నీటిని ఎక్కించి సరఫరా చేస్తున్నారు. పెచ్చులు ఊడి ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంకు సామర్థ్యాన్ని పరీక్షించి వినియోగానికి పనికి వస్తుందా లేదా.. ఎన్నిరోజుల వరకు ఉపయోగించవచ్చు అనేది నిర్ధారించాలని, ట్యాంకు కూలిపోకముందే కూల్చి వేయడం మంచిదని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు కనిపిస్తున్న దృశ్యం

షెడ్‌నెట్‌లు లేని నర్సరీలు!

● మొక్కల పెరుగుదలలో ఇబ్బందులు

కుభీర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): అడవుల శాతం పెంచేందుకు ప్రభుత్వం ఏటా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికి అవసరమైన మొక్కలు పెంచేందుకు గ్రామపంచాయతీకో నర్సరీ ఏర్పాటు చేసింది. ఎండల తీవ్రత కారణంగా మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో మొక్కల ఎదుగుదల ప్రశ్నార్థకంగా మారింది.

● మండలంలో ఇలా..

మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కాగా నీటి ఇబ్బందులు తదితర కారణాల వల్ల మండలంలోని జామ్‌గాం, గోడాపూర్, సిర్పెల్లి, ఫకీర్‌నాయక్ తండా జీపీలలో నర్సరీల ఏర్పాటు జరగలేదు. మిగత జీపీల్లో నర్సరీలను ఏర్పాటు చేసి విత్తనాలు నాటారు. ఈ ఏడాది ఒక్కో నర్సరీలో సుమారు 13వేల నుంచి 20 వేల మొక్కలు పెంచెందుకు చర్యలు చేపట్టగా మండల వ్యాప్తంగా ఉన్న నర్సరీల్లో, నీటి వసతి పుష్కలంగా గల జీపీలో జామ్‌గాం, గోడాపూర్, సిర్పెల్లి, ఫకీర్‌నాయక్ తండా గ్రామ పంచాయతీ గ్రామాలకు గాను మరో 40వేల మొక్కలశు అదనంగా పెంచుతున్నారు. వీటికి కలుపుకొని మొత్తం నాలుగు లక్షల 92 వేల మొక్కలను పెంచుతున్నారు.

● నర్సరీల్లో పెంచుతున్న మొక్కలివే..

నర్సరీల్లో గుల్‌మోరు, టోకోమో, వేప, చింత, శితాఫల్, జామ, నిమ్మ, ఆశ్వగంధ, పచ్చగన్నేరు, ఈత మొక్కలతో పాటు మరో పది రకాల మొక్కలను పెంచుతున్నారు. కుభీర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీల్లో ఇప్పటికే కవర్లలో విత్తనాలు నాటే పనులు పూర్తయ్యాయి. నర్సరీకి నెట్ లేక పోవడంతో మొక్కలు ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. ఎండ తీవ్రతకు కొన్ని వాడిపోతున్నాయి. మరికొన్ని మొలకలు కూడా రావడం లేదు.



కుభీర్‌లో ఏర్పాటు చేసిన నర్సరీ



ఆంధ్రజ్యోతి పరిశీలన

నర్సరీలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఎంపీడీవో

షెడ్‌నెట్‌ల ఏర్పాటుకు చర్యలు

● నవనీత్ కుమార్, ఎంపీడీవో కుభీర్



మండలంలోని నర్సరీలకు షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే సంబంధిత శాఖ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం. వారం రోజుల్లో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటాం. ప్రతీ నర్సరీలో తప్పనిసరిగా ప్రైమరీ బెడ్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించాం. విత్తనాలు సరిగ్గా మొలకెత్తనప్పుడు ఈ బెడ్‌లోని మొలకలను వాడుకోవచ్చని తెలియజేశాం. మొక్కలు పెరిగేలా సిబ్బందికి సూచనలు, సలహాలు చేస్తూ క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలిస్తున్నాం.



మొక్కజొన్న విత్తన కంకులను లారీలో నింపుతున్న కూలీలు

మొక్కజొన్నకు పెరిగిన డిమాండ్

● విత్తన సాగుపై రైతుల ఆసక్తి

బోథ్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): వివిధ విత్తన కంపెనీలు మండలంలోని రైతులను ప్రోత్సహిస్తూ మొక్కజొన్న విత్తనాల సాగుపై దృష్టి సాధించేలా కృషి చేస్తున్నారు. అయితే మొక్కజొన్నకు కంకితో క్వింటాకు 3వేల రూపాయల కొనుగోలు చేస్తున్నారు. అయితే రైతులకు గిట్టుబాటు కావడంతో విత్తన పంట సాగుపైనే దృష్టి సారిస్తున్నారు. సారవంతమైన నల్లరేగడి భూముల్లో కష్టపడి పంటలను సాగు చేసే రైతులు విత్తన పంట లాభదాయకంగా ఉందని అంటున్నారు. అయితే పలు రకాల కంపెనీల వారు ఈ ప్రాంతంలో రైతులను ప్రోత్సహించి విత్తన పంటలను సాగు చేయిస్తుండడంతో భవిష్యత్తులో రైతులు విత్తన పంట సాగుపైని దృశ్య సారించే ఆస్కారం ఉంది. అయితే వివిధ రకాల కంపెనీల వారు ఈసారి ఆవాల విత్తనాలను సైతం రైతులకు ఇచ్చి పంటలను సాగు చేస్తున్నారు. పెట్టుబడి సైతం కంపెనీల వారే ఇస్తుండడంతో రైతులు విత్తన సాగుపై దృష్టి సారించడం గమనార్హం.

బ్యాంకులో రైతుల

వినూత్న నిరసన

● బ్యాంకులో రైతుల అర్ధనగ్న ప్రదర్శన ● తమ ఖాతాలోని డబ్బులు తమకు ఇవ్వాలంటూ డిమాండ్



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న రైతులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి) : తమ ఖాతాలో ఉన్న డబ్బులు తమకు ఇవ్వాలంటూ ఆదిలాబాద్ పట్టణంలోని ఓ బ్యాంకులో కొంతమంది రైతులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. భీంపూర్ మండలం వడూర్ గ్రామానికి చెందిన జిల్లెల మోహన్ రూ.లక్ష, ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ గ్రామానికి చెందిన రైతు నల్ల విలాస్ రూ.76 వేలు, నక్కల జగదీష్ రూ.2లక్షలు గత ఏడాది పత్తి పంటకు సంబంధించిన డబ్బును పోస్టాఫీసు ఖాతాలో జమచేశారు. అయితే ఈ డబ్బు జమచేసిన వెంటనే గత సంవత్సరం సంబంధిత అప్పటి పోస్టుఆఫీస్ మేనేజర్ విజయ్‌జాదవ్ సైబర్ క్రైంకు పాల్పడడంతో పోలీసులు కేసునమోదు చేశారు. ఈ క్రమంలో రైతులకు రావాల్సిన డబ్బులు సంబంధిత ఢిల్లీ బ్యాంక్‌లో హోల్డ్‌లో ఉంచారు. అయితే కొంతమంది రైతులకు అప్పుడు జరిగిన ఆందోళనతో కలెక్టర్ రాజర్షి షా జోక్యంతో డబ్బులు చెల్లించడం జరగగా.. మరికొంతమంది రైతులకు చెల్లింపులు కాలేదు. దీంతో మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్ చౌక్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో కొంత మంది రైతులు చొక్కాలు ఇప్పి నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా హోల్డ్‌లో ఉన్న ఖాతాలను పునరుద్ధరించాలని కోరుతూ బ్యాంక్ చుట్టూ ప్రదక్షణలు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా చేశామన్నారు. గతేడాది కాలంగా తమ అకౌంట్లను హోల్డ్‌లో ఉంచడంతో లావాదేవీలు జరుపుకోలేకపోతున్నామని, అకౌంట్లో ఉన్న డబ్బులను వడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై అధికారులతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కాలయాపన చేస్తున్నారే తప్ప పునరుద్ధరించలేదని వాపోయారు. తమ ఖాతాలో జమ చేసిన డబ్బులను తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే విషయం బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విషయం తెలుసుకున్న సంబంధిత బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ అక్కడికి చేరుకొని నిరసన తెలిపిన రైతులతో చర్చలు జరిపారు. రైతులవద్ద నుంచి వివరాలను తెలుసుకొని ఢిల్లీకి పంపించారు. త్వరలో వారి అకౌంట్‌ను పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీరి అకౌంట్‌లు ఢిల్లీ బ్యాంకులో హోల్డ్‌లో ఉన్నాయని, వారి ఆదేశాలతో మళ్లీ పునరుద్ధరించబడుతాయని స్పష్టంచేశారు. సైబర్ నేరతో ముడిపడి ఉన్నందున అధికారులు ఆచితూచి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. త్వరలోనే వీరి ఖాతాలను పునరుద్ధరిస్తామని, ఖాతాదారులు ఆందోళనపడొద్దని భరోసా కల్పించారు.



రామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న దృశ్యం

ఘనంగా జగదాంబ దేవి, రామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన

ముథోల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తరోడా తండాలో మంగళవారం నూతనంగా నిర్మించిన జగదాంబ దేవి ఆలయంలో జగదాంబ దేవి విగ్రహం, రామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. మా ఊరుకు చెందిన ప్రేమ్‌సింగ్ మహరాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తండా వాసులతో పాటు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి'

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవ, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ కేశం లక్ష్మీ రమేష్ మంగళవారం తెలిపారు. రానున్న గురువారం నుంచి ఆదివారం వరకు నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు మూడు రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 36.8 : కనిష్ఠం 18.7
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
బుధవారం 19 ఫిబ్రవరి 2025



'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సౌజన్య సూచించారు. మంగళవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని స్పోర్ట్స్ స్కూల్లో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోక్సో, జువైనల్ చట్టాలతోపాటు తదితర వాటిపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే వాటి ద్వారా రక్షణ పొందగలుగుతామన్నారు.



కరత్వాడ ఎడమ కాలువ తూము వద్ద ఉన్న రైతులు

సాగునీటి కోసం రైతుల తంటాలు

బోథ్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కరత్వాడ చెరువు నుంచి విడుదల చేసిన సాగునీటి కోసం కను గుట్ట రైతులు తంటాలు పడుతున్నారు ప్రస్తుతం రబీ సీజన్ కింద మొక్కజొన్న పంటను రైతులు సాగు చేస్తున్నారు అయితే పంటలకు నీరు పెట్టిందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెరువు, కాలువల ద్వారా ద్వారా విడుదలైన నీరు తమ పొలాలకు చేరేందుకు పగలు రాత్రి తూము వద్దనే కాపలా కాస్తున్నారు. తూము ద్వారా వాగులో నీటిని నింపినట్లైతే తమ పంటచేలకు తడులు పెట్టవచ్చని కొంతమంది రైతులు వాదించగా మరి కొంతమంది రైతులు కాలువ ద్వారా నీరు వస్తేనే తమకు అందుతాయని తూము వద్ద నీటిని విడుదల చేస్తే తమ పొలాలకు నీరు రాదని వాగ్వాదానికి దిగారు. అయితే మంగళవారం మధ్యాహ్నం ఈ విషయమై రైతులు వాగ్వాదానికి దిగిన అనంతరం నీటి తడుల విషయమై ఒక నిర్ణయానికి వచ్చారు. కాలువ ద్వారా మూడు రోజులు నీటిని వాడుకుంటామని, తూము ద్వారా రెండు రోజులు వాడుకుంటామని నిర్ణయానికి వచ్చారు. మరి కొంతమంది రైతులు తూము ద్వారా కూడా మూడు రోజులు నీటిని వాడుకుంటామని పేర్కొనడం జరిగింది. అయితే రైతులందరి పంటలు పండాలంటే సమిష్టి నిర్ణయం తీసుకుందామని చర్చించి నీటి తడులకు మార్గం సుగమనం చేసుకున్నారు. భూగర్భ జలాలు వేగ వంతంగా అడుగంటి పోతుండడంతో బోరు బావులు మొర యిస్తున్నాయి. చేసేదిలేక రైతులు ఐకమత్యంతో సాగునీటిని వాడుకొని పంటలు ఎండిపోకుండా చూసుకుంటున్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సభ్యులు

ఎస్సీ వర్గీకరణ అంశాన్ని బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలి

నేరడిగొండ, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అంశాన్ని బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని మాల సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై సవరణలలో జరిగిన తప్పులను సరిదిద్ది సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లో సూచించినట్లు ఎంపరికల్ డేటా 2 జూన్ 2014 నుంచి ఇప్పటి వరకు లబ్ధిదారుల డాటాను తయారు చేయాలని తెలిపారు. దీంతో ఏ కులం వారు లబ్ధి పొందారు? ఏ కులం వారు వెనకబడ్డారు? అనే విషయం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. దీనిపై రానున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.

● 'అఖండ హరినామ సప్తాహ'కు ఆహ్వానం

నేరడిగొండ: నాందేడ్ జిల్లా కందార్‌లో ఈ నెల 27 నుంచి మార్చి 6వ తేదీ వరకు జరిగే అఖండ హరినామ సప్తాహ కార్యక్రమానికి హాజరు కావాలని ఏక్‌నాథ్ మహరాజ్ శిష్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. ఇందులో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, నాయకులు దేవన్న, ఖలీల్, మహాదేవ్, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరింది కాంగ్రెస్ వాళ్లు కాదు : పార్టీ నేతలు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరింది కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు కాదని నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆడె గజేందర్, తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'కాంగ్రెస్‌లో సమన్వయం కరువు' అనే కథనంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ కార్యకర్తలు చేరినట్లు వస్తున్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో నేతల మధ్య కూడా ఎలాంటి విభేదాలు లేవన్నారు. అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన డీసీసీబీ చైర్మన్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): డీసీసీబీ, పాక్స్ పదవీ కాలం పొడగించినందుకు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కలను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే వారితో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లికృష్ణారావు, జానారెడ్డిలను తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మర్నెని రవీందరావులను అడ్డి భోజారెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



ముఖ్యమంత్రితో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి



● భూమిని చదును చేస్తున్న రైతు



▸ జిల్లాలో బ్యాంకర్ల వేధింపులపై రైతుల ఆగ్రహం ▸ దిగుబడులు రాక.. అప్పుల బెంగతో ఆత్మహత్యలు
▸ ఏళ్లుగా ఊరిస్తు వస్తున్న సాగునీటి ప్రాజెక్టులు ▸ పంటల బీమా కోసం తప్పని ఎదురుచూపులు
▸ పథకాల అమలులోనూ కోతలు పెడుతున్న ప్రభుత్వం ▸ జిల్లావ్యాప్తంగా గడిచిన ఏడాది కాలంలో మొత్తం 35 మంది రైతుల ఆత్మహత్యలు

అన్నదాతలు.. ఆగమాగం!

ఆదిలాబాద్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలు, అప్పుల బాధలు భరించలేక జిల్లాలోని అన్నదాతలు ఆగమవుతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాకపోతుందా అన్న ధీమాతో పంటలను సాగు చేస్తున్న అన్నదాతలకు ఏటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. దీంతో మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తారు. అంతంతమాత్రంగానే సాగునీటి వనరులు ఉండడంతో ఎక్కువగా వర్షాధార పంటలనే పండిస్తారు. దీంతో వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటల సాగులో నష్టాలే వస్తున్నాయి. గడిచిన ఏడాది కాలంలో 35 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే బేల మండలానికి చెందిన ఓ రైతు బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ సంఘటనను మరిచి పోకముందే తాజాగా బ్యాంకు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కొంతమంది రైతులు ఎస్‌బీఐ బ్యాంకులోనే అర్ధనగ్న ప్రదర్శనకు దిగడం చర్చనీయాంశం మారింది. పంట డబ్బులను హోల్డ్‌లో పెట్టారం టూ మండిపడ్డారు. వానాకాలం సీజన్‌లో పంటల సాగు అధికంగానే కనిపిస్తు న్నా.. యాసంగి సీజన్‌లో మాత్రం సగానికి పైగా సాగు విస్తీర్ణం పడిపోతోంది. వేసవిలో పూర్తిగా ఉపాధి పనుల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిందుసేద్యం, చిన్న నీటి పథకాలు, యంత్రలక్ష్మి, సబ్సిడీ పథకాలపై నిండు నిర్లక్ష్యమే చూపుతోంది. గత్యంతరం లేక అప్పులు చేసి పంటలను సాగు చేస్తున్నా.. ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియంత్రణ కొరవడడం, సబ్సిడీలను ఎత్తి వేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి అన్నదాతలు నష్టాల్లో కూరుకుపోతున్నారు.



ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో నిరసన తెలుపుతున్న రైతులు

ఉసురు తీసుకుంటున్నారు..

కారణం ఏదైనా క్షణికావేశంలో అన్నదాతలు ఉసురు తీసుకుంటున్నారు. జిల్లాలో పంట చేతికి వచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. దిగుబడి రాక ఒకరు.. అప్పుల బాధతో మరొకరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జిల్లాలో గడిచిన ఏడాదిలో 35 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అసలు రైతుల ఆత్మహత్యలకు కారణాలు ఏమిటి? అనే విషయాన్ని అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకున్నట్లే కనిపించడం లేదు. బాధిత కుటుంబాల బాగోగులు తెలుసుకునే నాథుడే కరువవుతున్నాడు. ప్రతిపక్షాలు కూడా రైతు ఆత్మహత్యలపై అధికార పక్షాన్ని సరైన రీతిలో ప్రశ్నించక పోవడంతో అన్నదాతల కుటుంబాలు అరిగోస పడుతున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీ జిల్లాలో పర్యటించినా.. పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదంటున్నారు. అంతేకాకుండా కమిటీ జిల్లాలో పర్యటిస్తున్న సమయంలోనే బజార్‌హత్నూర్ మండలంలో ఓ రైతు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన రేపింది. పూర్తిస్థాయిలో రైతు ఆత్మహత్యలను నివారించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడం లేదని రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

అర ఎకరం తడవలే..

గత ప్రభుత్వ హయాంలో వందల కోట్ల రూపాయలను వెచ్చించి కోర్టా-చనకా బ్యారేజ్ నిర్మాణ పనులను దాదాపుగా పూర్తి చేసినా.. అర ఎకరం ఆయకట్టుకు సాగునీటిని అందించిన దాఖలలు కనిపించడం లేదు. ఏళ్ల తరబడి ఎదురుచూపులే కనిపిస్తున్నాయి. కోట్ల రూపాయల నిధులను నీళ్లపాలు చేశార న్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నా.. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయడం లేదంటున్నారు. అలాగే గత ఆరు నెలల క్రితం జిల్లాలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పలు ఎత్తిపోతల పథకాలకు భూమిపూజ చేశారు. అయినా ఇప్పటి వరకు ఎక్కడా పునాది రాయిపడినట్లు కనిపించడం లేదు. దీనిని బట్టి చూస్తుంటే జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై ఎంత నిర్లక్ష్యం ఉందో తెలుస్తునే ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. జిల్లాకు ఒరిగిందేమీ? లేదంటూ అన్నదాతలు

(తరువాయి 6వ పేజీలో...)

గిరిజన మారుమూల ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగుల శ్రేయస్సు కోసం ముందుండాలి

● డైరీ ఆవిష్కరణలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా

ఉట్నూర్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం నూతన డైరీని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా మంగళవారం ఆవిష్కరించారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి సమస్యల వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు కలిసి సమస్యలు వివరించారు. పీవో మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయులు శ్రేయస్సు కోసం టీఎస్ టీడబ్ల్యుటీయూ సంఘం కృషి చేయాలన్నారు. గిరిజన మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు శ్రేయస్సు కోసం సంఘం ఎల్లప్పుడు ముందుండాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు మద్దతు ఉంటుందని అన్నారు. 1983లో ప్రారంభించిన ఈ సంఘం గిరిజన సంక్షేమ శాఖలో పని చేసే ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకెళ్లాని, ఇది గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులకు మాతృ సంఘం అని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మారుమూల గిరిజన అటవీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు సంక్షేమం కోసం టీఎస్‌టీడబ్ల్యుటీయూ ఎప్పటికీ ముందు వరుసలో ఉంటుందని, ఆశ్రమ,



డైరీని ఆవిష్కరిస్తున్న పీవో ఖుష్బుగుప్తా

ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందులో జిల్లా గౌరవ అధ్యక్షులు మడావి లక్ష్మణ్, టీఎస్ టీడబ్ల్యుటీయూ కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్‌రవీందర్, పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్, జాదవ్‌శివాజి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మంగ నారాయణ, జగ్గారావ్, పర్చాకి హన్మంత్‌రావు, మహిళ కార్యదర్శి చంపావతి, మున్నిబాయి, నాయకులు రాథోడ్ పార్తిరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు : ఏఎస్పీ

తాంసి రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీ సురేందర్ రావు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని కప్పర్ల గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో



సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తున్న ఏఎస్పీ

ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లితండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించినప్పుడే విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచి సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సైన్స్ పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేలా ప్రాథమిక స్థాయి నుంచి పట్టుదలతో చదవాలన్నారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ రాణించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ కు దీటుగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఏఎస్పీ బహుమతులను ప్రదానం చేశారు. ఇందులో ఎస్సై రాధిక, తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై పునరాలోచన జరపాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చేపట్టిన అసెంబ్లి తీర్మాణాన్ని పునరాలోచన చేయాలని మాల సంక్షేమ సంఘం నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్‌ను కోరారు. మాలలకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ జిల్లా మాల, మాల ఉప కులాల సంఘాల ఆధ్వర్యంలో ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్‌ని వారి నివాసంలో మంగళవారం కలిసి అసెంబ్లిలో ప్రవేశ పెట్టిన బిల్లు పై పునరాలోచించాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ 22 శాతానికి పెంచాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల సంఘం అధ్యక్షులు కొప్పులరమేష్, ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఉట్నూర్ మండల అధ్యక్షుడు సింగారేభరత్, మాల సంఘం మండల అధ్యక్షులు సుశీల్‌కుమార్, మాల సంఘం ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు సంతపూరి రాజేశ్వర్, జిల్లా నాయకులు మేకల మల్లన్న, ములుకల రాజేశ్వర్, తౌటిఆశన్న, కాటంరమేష్, దాసండ్ల ప్రభాకర్, సుధీర్, పాశం రాఘవేంద్ర, మెట్టు ప్రహ్లాద్, దేవన్న, కోడిప్రభాకర్, అచ్చదేవానందం, మాల సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మాల సంక్షేమ సంఘ నాయకులు



ఉట్నూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

ఉట్నూర్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని రామ్‌లీలా మైదానంలో జరుగనున్న సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్, కార్య నిర్వహణ కన్వీనర్ రాథోడ్‌భీమ్‌రావులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవాలాల్ జయంతి పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతిని జాగృతి చేయడానికి కృషి చేసిన ఆధ్యాత్మిక బంజారా గురువు జయంతి కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బానోత్ జయవంతరావు, జాదవ్ రామ్‌కిషన్, నేతావత్ రాందాస్, రాజేశ్ నాయక్, అమృత్‌లాల్, మోహన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హీరాసుక జయంతి అధికారికంగా నిర్వహించాలి : పర్ధాన్ సమాజ్ నాయకులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): ఈనెల 23న ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో హీరాసుక జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పర్ధాన్ సమాజ్ నాయకుడు సిడాం రాంకిషన్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మెస్రం శంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వారు మాట్లాడారు. ఉత్సవాలకు ఆదివాసీ సమాజ్ కులస్తుల పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. హీరాసుక జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.



మాట్లాడుతున్న నాయకులు సిడాం రాంకిషన్, మెస్రం శంకర్